## తెలుగు పంచాంగం 16/2/2025, ఆదివారం

సమయ సమాచారం:
సూర్యోదయం: ఉదయం 6:45
సూర్యాస్తమయం: సాయంత్రం 6:14
తిథి:
కృష్ణ పక్ష చతుర్థి: ఫిబ్రవరి 15 రాత్రి 11:52 నుండి ఫిబ్రవరి 17 ఉదయం 2:16 వరకు
నక్షత్రం:
హస్త: ఫిబ్రవరి 16 ఉదయం 1:39 నుండి ఫిబ్రవరి 17 ఉదయం 4:31 వరకు
శుభ సమయాలు:
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:07 నుండి 12:53 వరకు
అమృతకాలం: రాత్రి 9:48 నుండి 11:35 వరకు
అశుభ సమయాలు:
రాహుకాలం: సాయంత్రం 4:48 నుండి 6:14 వరకు
యమగండం: మధ్యాహ్నం 12:30 నుండి 1:56 వరకు
దుర్ముహూర్తం: సాయంత్రం 4:37 నుండి 5:24 వరకు
వర్జ్యం: మధ్యాహ్నం 1:32 నుండి 3:20 వరకు

# సంపాదకీయం

**-అంతరించిపోతున్న మైదాన క్రీడలు**
**-మళ్లీ మైదానాల్లోకి వెళ్లే సమయం ఆసన్నమైంది!**



వ్యాసకర్త, బొజ్జ నిఖిల్

ఒకప్పుడు పిల్లలు సాయంత్రం అయ్యిందంటే ఆటల మైదానాల్లో కనిపించేవారు. గల్లీ క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ ఇలా ఒక్కటేమిటి! తలుపు బయట పెట్టగానే ఆటల హడావుడి కనిపించేది. కానీ ఇప్పుడు? మైదానాలు ఖాళీగా మారిపోతున్నాయి. కారణంయిడిజిటల్ వినోదాల ప్రభావం.

**-మైదానాల నుండి మొబైల్ స్క్రీన్ వరకు**

నేటి తరం పిల్లలకు ఆట అంటే మొబైల్ స్క్రీన్, వీడియో గేమ్స్, ప్లేస్టేషన్. ఫోన్ లేకుండా గంటసేపు కూడా ఉండలేని పరిస్థితి. ఆటను మైదానాల నుంచి గదుల్లోకి పరిమితం చేసేసారు. ఫలితంగా, శారీరక కదలికలు తగ్గిపోయాయి, కంటి సమస్యలు, మెదడు చురుకుదనం తగ్గిపోతున్నాయి. చిన్న వయస్సులోనే ఒత్తిడికి గురవుతున్నారు.

**మైదాన క్రీడలుఆరోగ్యానికి ఆక్సిజన్!**

మీరు గమనించారా? మైదాన క్రీడలు ఆడే పిల్లలు ఎప్పుడూ ఆరోగ్యంగా, ఉల్లాసంగా, సమాజంతో కలిసిపోతూ కనిపిస్తారు. మైదానాల్లో ఆడటం వల్ల:
-శారీరక దృఢత్వం పెరుగుతుంది
-మెదడు చురుకుదనం, ఏకాగ్రత మెరుగవుతుంది
-క్రమశిక్షణ, సమయపాలన, ఐక్యత పెరుగుతాయి
-రోగనిరోధక శక్తి బలపడుతుంది

ముఖ్యంగా, బయటి గాలిలో ఆడటం వల్ల విటమిన్-డి పెరిగి ఎముకలు బలపడతాయి. స్ట్రెస్ తగ్గి, మనసు హాయిగా ఉంటుంది.

**తల్లిదండ్రులు గమనించాల్సిన విషయాలు**

పిల్లలు స్క్రీన్‌కు బానిసలవకుండా, మైదానాలకు వెళ్లేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. వీకెండ్స్‌లో కుటుంబమంతా కలిసి బహిరంగ క్రీడల్లో పాల్గొంటే, పిల్లలు ఆటల పట్ల ఆసక్తి పెంచుకుంటారు.

**స్కూల్స్, ప్రభుత్వాల బాధ్యత**

ప్రైవేట్ స్కూల్స్, ప్రభుత్వ సంస్థలు కూడా క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి. స్కూల్స్‌లో స్పోర్ట్స్ అవర్ తప్పనిసరి చేయాలి. కాలనీలు, పట్టణాల్లో ఒక్కో మైదానాన్ని అభివృద్ధి చేయాలి. క్రీడా పోటీలు నిర్వహించి పిల్లలను ప్రోత్సహించాలి.

**టెక్నాలజీని సమతులంగా వాడుదాం**

మొబైల్ గేమ్స్, వీడియో గేమ్స్ పూర్తిగా మానలేం. కానీ వాటిని పరిమిత సమయానికి పరిమితం చేసి, మైదాన క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి. పిల్లలకు వారానికి కనీసం 10-12 గంటలు బహిరంగ వాతావరణంలో గడపేలా ప్రోత్సహించాలి.

**మళ్లీ మైదానాల్లో పరుగెడదాం!**

పరీక్షల ఒత్తిడి, స్క్రీన్ బందీ, బిజీ లైఫ్ఇవి అన్నీ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. కానీ స్మార్ట్‌ఫోన్‌ను కొద్దిగా పక్కన పెట్టి మైదానంలో అరగంట ఆడితే శరీరం హుషారుగా ఉంటుంది, మనసు ఉల్లాసంగా మారుతుంది.

అందుకే, మీ పిల్లల్ని, స్నేహితులను, కుటుంబ సభ్యులను మళ్లీ మైదానాల్లోకి రప్పించండి! ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలంటే మైదాన క్రీడలే మార్గం!

# రాగి అంబలి తాగడం ద్వారా విటమిన్ సి లభిస్తుంది

## - జి. చెన్న కిషన్ రెడ్డి




**కద్తాల్, ఫిబ్రవరి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రస్తుత వేసవికాలంలో తెలిపారు. కద్తాల్ బస్టాండ్ ఆవరణలో ప్రయాణికుల సౌకర్యార్థం లయన్ జి. రంగారెడ్డి కుమారుడు జి. ఆయాన్స్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని ప్రోగ్రాం కోఆర్డినేటర్ జి. చెన్న కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవికాలంలో ఎండలు మండుతున్న వేళ ఉష్ణోగ్రత తగ్గించుకోవడం కోసం బాటసారులు మరియు ప్రయాణికులకు అంబలి కేంద్రం ఎంతో దోహదపడుతుందని, ఆరోగ్యానికి హానికరమైన చల్లటి శీతల పానీయాలను దూరంగా ఉంటూ తక్కువ ఖర్చుతో ఇంట్లో తయారు చేసే రాగి అంబలి తాగడం వల్ల ఎంతో శక్తిని ఇస్తుందని పేర్కొన్నారు. సుమారు 400 మందికి అంబలి పంపిణీ చేసినట్లు లయన్స్ క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి, కార్యదర్శి దోనాదుల మహేష్, లయన్ సభ్యులు దూదే రాజేందర్ యాదవ్, జల్కం రమేష్, కృష్ణ, వెంకటయ్య, ధర్మేందర్, శివ, తరుణ్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేసిన ఏ సిపి



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 15 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
ఇబ్రహీంపట్నం ఏసీపి కార్యాలయం లో వివిచ్పిఎస్ ఆధ్వర్యంలో ముగ్గురు దివ్యాంగులకు ట్రై సైకిళ్లను ఏ సి పి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దివ్యాంగు సంక్షేమానికి కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు . దివ్యంగులు అన్ని రంగాల్లో ప్రార్థించాలని రాణించాలని కోరారు ఈ కార్యక్రమంలో బి హెచ్ పి ఎస్ నాయకులు కాళ్ల జంగయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# వేసవిలో నీటిని పొదుపుగా వాడాలి

## -ఎంపీడీవో నరేందర్ రెడ్డి



**యాచారం,ఫిబ్రవరి 15( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
యాచారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు అధికారులతో ఎంపీడీవో నరేందర్ రెడ్డి సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ... వేసవి లో నీటి ఎద్దడి రాకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ముందస్తు చర్యలు చేపట్టి బోరు బావులు ఎక్కి తీసుకురావాలని అన్నారు నీటి లీకేజీలను అరికట్టి , పొదుపుగా వాడాలని ఆయన సూచించారు .

# పురాతన దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి





## -ఆలూరు రవీందర్ గుప్తా

**ఇబ్రహీంపట్నం,ఫిబ్రవరి 15 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
యాచారం మండల పరిధిలోని తక్కల్లపల్లి కొత్తపల్లి ఆలయంలో కొలువుతీరిన గోదాదేవి పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి భక్తులు గతంలో రావడానికి నానా ఇబ్బందులు పడేవారు అది చూసి ఆలూరు రవీందర్ గుప్త 5 సంవత్సరాల కిందట గుట్ట కింద నుంచి గుట్ట పై వరకు సొంత డబ్బులతో 5 సంవత్సరాల క్రితం సిసి రోడ్ నిర్మాణం చేశారు రవీందర్ గుప్త . ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా గుట్ట మధ్యాహ్నం నుండి పురాతన దేవాలయం వెంకటేశ్వర స్వామి వరకు మెట్లు నిర్మాణం చేస్తానని ఆలూరు రవీందర్ గుప్తా తెలిపారు ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు అల్లూరు కవిత రవీందర్



గుప్త ను ఘనంగా సన్మానించారు . సిసి రోడ్ నిర్మాణం తర్వాత భక్తులు దర్శించుకోవడానికి గుట్టపై వరకు కార్లు బైకులపై గుట్టపై భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి.. మొక్కులు తీర్చుకుంటున్నారు . జాతర మహోత్సవం సందర్భంగా వేంకటేశ్వర స్వామి గుట్ట ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ **సందర్భంగా రవీంద్ర గుప్త మాట్లాడుతూ ...**
పురాతన దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి ...
దేవాలయ అభివృద్ధికి ఎప్పుడూ రవీందర్ గుప్త ముందుంటానే తెలిపారు .అందరూ సుఖశాంతులతో ఉండాలని, భగవంతుడి కృప అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. పురాతన ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# కౌటికె విఠల్ ఆధ్వర్యంలో ఘనంగా సిర్నా సువర్ణ జన్మదిన వేడుకలు

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారతీయ జీవిత బీమా సంస్థలో చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ గా అత్యున్నత స్థాయిలో సేవలందిస్తూ, తన పాలసీదారుల జన్మదినోత్సవాలను ప్రత్యేకంగా జరుపుకోవడం అలవాటుగా చేసుకున్న కౌటికె విఠల్, ఈరోజు తన విలువైన పాలసీదారులలో ఒకరైన ఆర్ఎస్ బ్రదర్స్ మరియు సౌత్ ఇండియా షాపింగ్ మాల్ యజమానురాలు సిర్నా సువర్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని వెయ్యిమంది తో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రి వద్ద ఏర్పాటుచేసిన ఈ భోజన కార్యక్రమంలో వెయ్యిమందికి పైగా భోజనం అందించి, వారు అందించిన దీవెనలు సిర్నా సువర్ణకు లభించాలని కౌటికె విఠల్ ఆకాంక్షించారు. జన్మదినోత్సవాన్ని ఇతరులతో కలిసి భోజనం పంచుకునే విధంగా జరుపుకోవడం ద్వారా,



పాలసీదారులకు శతాయుష్షు కలగాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ అధ్యక్షులు టంగుటూరి రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఈరోజుల్లో ఆకలితో గడిపే ఎంతో మంది ఉన్నారు, అలాంటి వారికి భోజనం అందించడంతో మానవత్వం చాటుతున్నారు. ఇప్పటివరకు 6000 మందికి పైగా భోజనం ఏర్పాటు చేయడం విశేషం. కౌటికె విఠల్ చేస్తున్న ఈ మహోన్నత కార్యక్రమం నిరంతరంగా



కొనసాగాలని భగవంతుడు ఆయురారోగ్య ఐశ్వర్యాలను ప్రసాదించాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్ఎస్ బ్రదర్స్ సౌత్ ఇండియా షాపింగ్ మాల్ యజమానులు రాజమౌళి, సిర్నా సువర్ణ, వారి కుమార్తె లలిత, టంగుటూరి రామకృష్ణ, నిజామాబాద్ నుండి ప్రత్యేకంగా కౌటికె శంకర్, కౌటికె ఆదిత్య మరియు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఇతర నాయకులు హాజరయ్యారు.

# టీఎస్ఎస్ఓ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహణ



**ఆమనగల్లు, ఫిబ్రవరి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఆమనగల్లు పట్టణంలోని వాసవి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టీఎస్ఎస్ఓ) ఆధ్వర్యంలో ఎస్.ఎస్.సీ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాపిశెట్టి రాము హాజరై, ప్రశ్నాపత్రాలు విడుదల చేసి విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ, టాలెంట్ టెస్ట్ ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను బయటకు తీయడానికి దోహదపడుతుందని, భవిష్యత్తులో ఇది వారికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ కర్రే సుదర్శన్, తెలంగాణ యూనియన్ ఫిలిం డాన్సర్ శంకర్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పిప్పళ్ళ శివశంకర్, ఏవీ శర్మ, శివలింగం, శ్రీరామ్, నరేష్, శ్రీశైలం, మీసాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో గిరిజనులు మరింత అభివృద్ధి సాధించాలి..

-మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

-తాటిగడ్డ తండాలో ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



**షాద్ నగర్ ఫిబ్రవరి 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో గిరిజనులు అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా నందిగామ మండలం తాటిగడ్డ తాండలో శనివారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి హాజరై భవాని మాత మరియు సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం ఆయన చూపించిన మార్గం ఆదర్శనీయమని అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడలు నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా గిరిజన సోదర సోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ నాయక్, రాందాస్ నాయక్, భద్రు నాయక్, శ్రీను నాయక్, తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి



**దేవరకొండ, ఫిబ్రవరి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని పురస్కరించుకొని, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో అధ్యక్షుడు ఎన్వీటీ, ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, సభ్యులు కలిసి సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం, సభ్యులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎన్వీటీ మాట్లాడుతూ, "గిరిజన బంజారాలకు పురాతన సంస్కృతిని పరిచయం చేస్తూ, జీవహింస, మాంసం తినటం వంటి పనులకు దూరంగా ఉండాలని సూచించారు. బంజారాలకు ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్" అని కొనియాడారు. మొక్కల ప్రాముఖ్యతను వివరిస్తూ, "ప్రతి ఒక్కరూ వారి ఇంటి ముందల, షాపుల ముందల, రోడ్డు ఇరువైపులా మొక్కలు నాటాలని, తమ వంతు బాధ్యతగా నీరు పోసి కాపాడుకోవాలని" అన్నారు. మొక్కలు గాలిలోని కార్బన్ డయాక్సైడ్‌ను తొలగిస్తాయి, ఓజోన్, రేణువుల వంటి వాయు కాలుష్యాలను తగ్గిస్తాయి. అడవులు సహజ ఫిల్టర్‌లుగా పనిచేస్తాయి. "మొక్కలు నేల ఆరోగ్యం కాపాడడం, జీవవైవిధ్యాన్ని సుసంపన్నం చేయడం, అనేక జంతువులకు ఆశ్రయం కల్పించడం, తినడానికి ఆహారాన్ని అందించడం, మరియు ఔషధాలు తయారుచేయడం వంటి అనేక ప్రయోజనాలు కలిగిస్తాయి" అని తెలిపారు.

# సీఎం సహాయ నిధి పథకం పేదలకు వరం

– మాజీ ఎంపిటిసి గడల మాధవి మల్లేష్



**యాచారం,ఫిబ్రవరి 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలాంటిదని తక్కలపల్లి మాజీ ఎంపిటిసి గడల మాధవి మల్లేష్ అన్నారు. తక్కళ్ళపల్లి గ్రామానికి చెందిన కంబాలపల్లి పద్మ అనే మహిళ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది . ఆస్పత్రి ఖర్చులు నిమిత్తం రూ.2,50,000 ఎల్వోసి(రెండు లక్షల యాభై వేలు) చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... సీఎం సహాయ నిధి పథకం వల్ల పేదలకు ఎంతో ఆర్థిక మేలు జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి , జగదీష్ తదితరులు పాల్గొన్నారు

## పాఠకులకు గమనిక:




**మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.**

**మమ్మల్ని సంప్రదించడానికి:**

**ఇమెయిల్:** neelagiriexpress@gmail.com

**సంప్రదింపు నెంబర్: 9705770909**

**మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.**

మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!

# కడ్తాల్ లో గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు





**కడ్తాల్, ఫిబ్రవరి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

సంత్ సేవాలాల్ చిన్నప్పటినుంచి సేవాగుణం ఉండేది. తల్లి తనకోసం పంపిన ఆహారాన్ని ఆకలితో ఉన్నవాళ్ళకు ఇచ్చేవారు. దేశవ్యాప్తంగా బంజారాలను చైతన్య పరుస్తూ తండాల అభివృద్ధి కోసం కృషి చేశారు. గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలకు ఎటువంటి గ్రంథాలు ఆధారాలు లేకపోయినప్పటికీ.. ఆ జాతిలోని మహనీయులు ఇచ్చిన సందేశాలే మార్గదర్శకాలుగా వందల ఏళ్ల నుంచి ప్రత్యేక విధానంలో జీవిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. సంతు సేవాలాల్ 286 జయంతిని పురస్కరించుకుని కడ్తాల్ మండలం కేంద్రంలో మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అధ్వర్యంలో గిరిజన





నాయకులు, ప్రజాప్రతిని, మహిళలతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీశైలం - హైదరాబాద్ జాతీయ రహదారిపై ర్యాలీలు, నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, టీ పీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, మాజి జెడ్పీటీసీ విజీత రెడ్డి, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్, నాయకులు, హన్మనాయక్, లచ్చి రామ్ నాయక్, బిక్య నాయక్, శంకర్ నాయక్, లక్పతి నాయక్, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**ఆమనగల్, ఫిబ్రవరి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని పురస్కరించుకొని ఆమనగల్ మున్సిపాలిటీలోని సాకిబండ, ఎర్ర్యబీక్య, నుచ్చుగుట్ట, మేడిగడ్డ, శంకర్ కుంట, స్వామాయపల్లి తండాలలో భారీ ర్యాలీ నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు. శోభాయాత్రలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ, "సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ భారతదేశ బంజారాలతో పాటు ప్రపంచంలోని బంజారాలకు ఆరాధ్య దైవం. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అనంతపూర్ జిల్లా గుత్తి తాలూకా రాంజీ నాయక్ తండలో 1739 ఫిబ్రవరి 15న తల్లి ధర్మని భాయి, తండ్రి భీమానాయక్ దంపతులకు జన్మించారు. సంచార జీవితం గడుపుతున్న బంజారా జాతినకి దశ దిశ జీవన మార్గాలను చూపిస్తూ, స్థిర నివాసాలను ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తూ జాతి జాగరణ మార్గనిర్దేశం చేసిన మహనీయుడు" అని కొనియాడారు. అదే విధంగా, "తన జీవితకాలం మొత్తం బ్రహ్మచారిగా ఉండి పశువులను మేపుతూ జాతీ జనులకు సేవలు చేసిన సేవాలాల్ మహారాజ్, తన అధ్యాత్మిక భక్తి మార్గాన్ని విడవకుండా మాత దుర్గా దేవిని, ప్రకృతిని పూజించేవారు. దాంతో







సేవాలాల్ భక్తికి మెచ్చి దుర్గామాత ప్రత్యక్షం కావడం జరిగింది. ఈ విధంగా, బంజారాలను జాగరణ చేసిన సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఆమనగల్ మున్సిపాలిటీలో శోభాయాత్ర మరియు భోగ్ బండార్ నిర్వహించడం జరిగింది," అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్ నాయక్, టిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు పత్యా నాయక్, ఆమనగల్ మాజీ కౌన్సిలర్ ఝాన్సీ శేఖర్, టిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష్ నాయక్, నాగర్ కర్నూల్ జిల్లా బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, ఆమనగల్ మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మండ్లి రాములు, బిజెపి పార్టీ సీనియర్ లీడర్ పత్య నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ రవీందర్ నాయక్, మేడిగడ్డ మాజీ సర్పంచ్ అంబర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. ఇక, పార్టీలకతీతంగా కుల సంఘాలు భారీ ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

